# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 133 | మంగళవారం | 26-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938







## అల్లు అర్జున్-బాసిల్ జోసెఫ్ మూవీ 'శక్తిమాన్' కాదు



టాలీవుడ్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న అల్లు అర్జున్.. 'పుష్ప 2' తర్వాత ఇతర భాషల స్టార్ డైరెక్టర్లతో పని చేయడానికి లైన్ క్లియర్ చేసుకుంటున్నారు. ఇప్పటికే కోలీవుడ్ మాస్ డైరెక్టర్ అట్లీ తో సినిమా కన్ఫర్మ్ కాగా.. 'మిన్నల్ మురళి చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న మలయాళ దర్శకుడు బాసిల్ జోసెఫ్‌తో కూడా బన్నీ ఒక భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నారు. అయితే, ఈ ప్రాజెక్ట్ 'శక్తిమాన్' రీమేక్ అంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదని మేకర్స్ స్పష్టం చేశారు. బాసిల్ జోసెఫ్,అల్లు అర్జున్ కాంబో మూవీపై బాలీవుడ్ అండ్ టాలీవుడ్ మీడియాలో వస్తున్న ఊహాగానాలకు స్క్రిప్ట్ రైటర్, డైరెక్టర్ అరుణ్ అనిరుధన్ చెక్ పెట్టారు.


అరుణ్ అనిరుధన్ క్లారిటీ ఇస్తూ.. తాము రాసుకున్న 'శక్తిమాన్' కథ పక్కన పెట్టేసామని, అల్లు అర్జున్ కోసం బాసిల్ జోసెఫ్ సిద్ధం చేస్తున్న కథ పూర్తిగా భిన్నమైనదని స్పష్టం చేశారు. ఈ సినిమా జోనర్.. కథాంశం కి సంబంధించిన ఫైనల్ డిస్కషన్స్ ప్రస్తుతం జరుగుతున్నాయి. అయితే ఇటీవల జరిగిన మెగా అల్లు వారసుడు అల్లు శిరీష్వివాహ వేడుకకు దర్శకుడు బాసిల్ జోసెఫ్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. కేవలం మర్యాదపూర్వకంగానే కాకుండా.. ఈ పెళ్లి వేడుకల సమయంలోనే అల్లు అర్జున్, బాసిల్ జోసెఫ్ పలుమార్లు భేటీ అయి కథా చర్చలు జరిపినట్లు ఫిలిం నగర్ వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రాజెక్ట్‌ను గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించబోతున్నట్లు సమాచారం

## అంజలి ఖాతాలో బంపర్ ఆఫర్




హీరోయిన్ అంజలి తన అద్భుతమైన నటనతో, హోమ్లీ లుక్స్‌తో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించిన ఈ బ్యూటీ, ప్రస్తుతం కూడా క్రేజీ ప్రాజెక్టులతో వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. గత ఏడాది విడుదలైన 'మదగజరాజా' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న అంజలి, తాజాగా ఒక బంపర్ ఆఫర్ దక్కించుకున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు వైరల్ అవుతున్నాయి. తాజా .. సమాచారం ప్రకారం.. అంజలి తన కెరీర్ ఆరంభంలో జతకట్టిన ఓ హీరో సరసన మరోసారి రొమాన్స్ చేయబోతోంది. కోలీవుడ్ టాలెంటెడ్ హీరో జీవా, అంజలి కాంబినేషన్‌లో గత 2007 లో వచ్చిన 'కత్రదు తమిజ్' (తెలుగులో 'కళాశాల రఘురామ్') సినిమా ఎంతటి సంచలన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఆ మూవీలో వీరిద్దరి నటనకు, కెమిస్ట్రీకి ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. దాదాపు 19 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఈ హిట్ పెయిర్ మళ్లీ ఒకే స్క్రీన్‌పై కనిపించబోతుండటంతో అటు అభిమానుల్లో, ఇటు ప్రేక్షకుల్లో భారీ అంచనాలు, ఆసక్తి నెలకొన్నాయి. ఈ క్రేజీ లవ్ అండ్ రొమాంటిక్ డ్రామాకు వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు వసంత బాలన్ దర్శకత్వం వహించబోతున్నారు. వైవిధ్యమైన కథలను తెరకెక్కించడంలో ఆయన రూటే సెపరేట్. ఇక ఈ సినిమాను కన్నన్ రవి గ్రూప్స్ సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కథా చర్చలు ఇప్పటికే ముగిశాయని, త్వరలోనే అధికారిక ప్రకటనతో పాటు పూజా కార్యక్రమాలతో సినిమాను పట్టాలెక్కించబోతున్నట్లు తెలుస్తోంది.

## ఎస్తర్ నోరోన్హా హీరోయిన్ గా హారర్ కామెడీ థ్రిల్లర్



ఎస్తర్ నోరోన్హా కథానాయికగా ఎస్.కె గోపాల్ దర్శకత్వంలో బ్లూ రే సర్క్యూట్స్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ వన్ గా నిర్మితమవుతున్న కొత్త చిత్రం ప్రారంభమైంది. హీరోయిన్ గా నూపూర్ ముఖర్జీ నటిస్తోంది. ముఖ్య పాత్రల్లో ముగ్గురు హీరోలు.. ముగ్గురు హీరోయిన్లు కూడా నటిస్తారు. ఈ చిత్రానికి సంబంధించి త్వరలోనే వివరాలు ప్రకటిస్తారు. సోమవారం మణికొండ శివాలయంలో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభమైంది. ఈ పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 'సంతోషం' ఫిలిం మ్యాగజైన్ అధినేత, నిర్మాత సురేష్ కొండేటి హీరో హీరోయిన్ల పై క్లాప్ కొట్టారు. నవ్యాంధ్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ ఎస్వీఎన్ రావు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఎక్స్ మినిస్టర్ వేణుగోపాల చారి స్క్రిప్ట్ అందించారు. ఈ చిత్రం పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో దర్శక, నిర్మాతలు ఎస్.కె గోపాల్, అభినంద మాట్లాడుతూ జూన్ రెండవ వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలవుతుందని.. ఈ లోపు మిగతా ఆర్టిస్టులు, లొకేషన్స్ , ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ చేసుకుంటామని తెలిపారు. సాంగ్స్ ఆల్రెడీ రికార్డింగ్ దశలో ఉన్నాయని చెప్పారు. ఈ సినిమా ముఖ్యంగా హారర్ కామెడీ థ్రిల్లర్ గా ప్రేక్షకులను మెప్పించేట్లు తెరకెక్కించనున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా చిత్రం రూపుద్దిద్దుకోనుందని చెప్పారు. ఈ చిత్రానికి సంబంధించి నటీనటులు , హీరో చాక్లెట్ బాయ్ పవన్, ఒక హీరోయిన్ గా సంధ్య ను సెలెక్ట్ చేశామని, మిగతా ఇద్దరు హీరోలు.. ఇద్దరు హీరోయిన్లు సెలక్షన్స్ చేస్తున్నామని తెలిపారు. ఈ చిత్రానికి దర్శకత్వం : ఎస్.కె గోపాల్, నిర్మాత, దర్శకత్వ పర్యవేక్షణ : అభినంద, మ్యూజిక్ : అజయ్ పట్నాయక్. సినిమాటోగ్రఫీ : మను టిఎఫ్ఐ, ప్రసాద్, పీఆర్ఓ : బాబు నాయక్



## యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న 'పెద్ది' ఐటెం సాంగ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'పెద్ది'. గత కొద్ది కాలంగా ఎక్కడ చూసినా ఈ సినిమా గురించే చర్చించుకుంటున్నారు. ఇన్నాళ్లు వాయిదా పడుతూ వచ్చిన 'పెద్ది' జూన్ 4న థియేటర్స్‌లోకి రాబోతుండటంతో చిత్రబృందం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇక ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ అంచనాలను పెంచగా.. ఇప్పుడు ఓ మాస్ సాంగ్ విడుదల కాగా.. యూట్యూబ్‌ను షేక్ చేస్తోంది. చీర చొక్క.. చిక్కెడిపోవాలో అంటూ సాగే ఈ పాటలో రామ్ చరణ్ సరసన శృతి హాసన్‌తో పాటుగా ఇందులో హీరోయిన్‌గా చేసిన జాన్వీ కపూర్ కూడా చిందులేసింది. ముగ్గురు స్టార్ల డ్యాన్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంది. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటను రక్షిత సురేష్ అద్భుతంగా పాడారు. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందించగా.. బుచ్చిబాబు సనా దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో జగపతి బాబు, దివ్యేందు శర్మ, శివరాజ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. ఇప్పటికే 'పెద్ది'పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

సింగిల్ స్క్రీన్స్ కి పర్సెంటేజ్ విషయంలో ప్రస్తుతం నెలకొన్న సంక్షోభాన్ని తెలుగు సినీ పరిశ్రమ పెద్దలు ఈ రోజు మధ్యాహ్నం , మెగాస్టార్ శ్రీ చిరంజీవి గారి దృష్టికి తీసుకొచ్చారు.

విషయాలన్నీ పూర్తిగా విన్న శ్రీ చిరంజీవి పరిశ్రమ లో భాగస్వాములయిన అందరికీ పూర్తి న్యాయం జరిగేలా వుండాలని , ఒక్క సినిమా గురించో , ఒక్క సెక్టార్ గురించో ఈ చర్చ కాదని, అందరికీ ఆమోదయోగ్యంగా వుండాలనే పరిశ్రమ కొన్ని పద్దతులను ఏర్పరుచుకుంది అన్నారు.

తెలుగు చిత్ర పరిశ్రమ కి హైయెస్ట్ బాడీ తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అన్న విషయాన్ని గుర్తు చేసి, ఆ ఛాంబర్ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి వుండటం అందరికీ సముచితం అన్నారు. ఒకసారి అందరినీ సంప్రదించి , పర్సెంటేజ్ మోడల్ మీద ఒక కమిటీని ఏర్పాటు చేస్తూ ఛాంబర్ ఒక నిర్ణయాన్ని తీసుకున్న తర్వాత దాన్ని వ్యతిరేకిస్తూ మీడియా ముందు ఏ ఒక్కరూ అభిప్రాయాలు వ్యక్తపరచటం తగదని అన్నారు. ఇలాంటి వాటివల్ల ఇండస్ట్రీ ఒక్కటిగా లేదన్న సందేశం ఇవ్వకూడదని అన్నారు.

ఇంతకు ముందు వేసిన వేరే కమిటీ ల పని తీరు , ఫలితాల పట్ల సింగిల్ స్క్రీన్స్ సభ్యులలో కొంత అసంతృప్తి , అపనమ్మకం వుందన్న విషయం అర్ధం అయిందన్నారు. ఈ సారి ఛాంబర్ ఏర్పాటు చేసిన కమిటీ అనుకున్న గడువులో అంటే జూన్ 30 వ తేదీ వరకూ , అన్ని విషయాలని పూర్తిగా పరిశీలించి ప్రొడ్యూసర్స్ , డిస్ట్రిబ్యూటర్స్ , ఎక్సిబిటర్స్ అందరికీ న్యాయం జరిగేలా పర్సెంటేజ్ మోడల్ మీద ప్రతిపాదనని చేస్తుందని తనకు నమ్మకం వుందని, ఆ కమిటీ సకాలంలో తన బాధ్యతలు పూర్తిచేసి నివేదిక ఇవ్వటానికి తనవంతు కూడా పూర్తి ప్రయత్నం చేస్తానని శ్రీ చిరంజీవి హామీ ఇచ్చారు.



శ్రీ చిరంజీవి సమయం వెచ్చించి తమకున్న సమస్యలని , భయాలని, ప్రస్తుతం సింగిల్ స్క్రీన్స్ కి వున్న పరిస్థితులని అవగాహన చేసుకుని అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇవ్వటం పట్ల సభ్యులందరూ పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు . వారి అసోసియేషన్స్ లో వున్న మిగతా సభ్యులందరికి ఈ సమావేశం గురించి తెలియచేసి 24 గంటలలో తమ ఆమోదాన్ని తెలియచేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో టీఎఫ్సీసీ ప్రెసిడెంట్ శ్రీ సురేష్ బాబు , శ్రీ అల్లు అరవింద్ , టీఎఫ్సీసీ చైర్మన్. శ్రీ దిల్ రాజు , ప్రముఖ నిర్మాతలు శ్రీ కే ఎల్ నారాయణ, శ్రీ సునీల్ నారంగ్ , శ్రీ భరత్ నారంగ్ , తెలంగాణ ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ శ్రీ శేఖర్ , శ్రీ అనుపమ్ , శ్రీ శ్రీధర్ , శ్రీ సదానంద్ గౌడ్ , సుదర్శన్ థియేటర్ ప్రొప్రయిటర్ శ్రీ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

BCINEET OTT DISTRIBUTION RELEASE

సినీ చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 134 | మంగళవారం | 26-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

## చైతన్య కేంద్రం - సైకలాజికల్ కౌన్సెలింగ్ సెంటర్ యూసుఫ్‌గూడలో ప్రారంభం



సీనియర్ సైకాలజిస్ట్ ఎ. సుధాకర్ గారిచే ఏర్పాటు చేయబడిన నూతన సైకలాజికల్ కౌన్సెలింగ్ సెంటర్ బిచైతన్య కేంద్రంబి నేడు యూసుఫ్‌గూడలో ప్రారంభమైంది. తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మోతుకూరి రాంచందర్ గారు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. సమాజానికి వృత్తిపరమైన మానసిక ఆరోగ్య సహాయాన్ని అందించడమే ఈ కేంద్ర లక్ష్యం.

ఈ సందర్భంగా మాట్లాడిన డా. మోతుకూరి రాంచందర్ గారు, ప్రస్తుత పరిస్థితుల్లో కౌన్సెలింగ్ సెంటర్ల అవసరాన్ని నొక్కి చెప్పారు. నేటి తరం ప్రవర్తనా సమస్యలు, భావోద్వేగ సమస్యలు మరియు మానసిక సమస్యలను ఎక్కువగా ఎదుర్కొంటోందని ఆయన అభిప్రాయపడ్డారు. సకాలంలో జోక్యం లేకపోవడం వల్ల వ్యక్తులు తరచుగా డిప్రెషన్‌లోకి వెళు తున్నారు, అసహజంగా ప్రవర్తిస్తున్నారు మరియు తాము ఏమి చేస్తున్నారో తెలియని స్థితికి చేరుకుంటున్నారు. దీని కారణంగా సమాజంలో ఆత్మహత్యలు, హింసాత్మక సంఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు.



"ఆరోగ్యకరమైన భావి తరాన్ని నిర్మించాలంటే, పాఠశాల స్థాయి నుంచే సైకాలజిస్టుల ఉనికి తప్పనిసరి" అని డా. రాంచందర్ గారు అన్నారు. చిన్న వయసు నుంచే మానసిక మార్గదర్శకత్వం లభిస్తే పిల్లల్లో భావోద్వేగ స్థైర్యం, సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యాలు, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతాయని ఆయన చెప్పారు.

చైతన్య కేంద్రం– వ్యవస్థాపకులు సీనియర్ సైకాలజిస్ట్ ఎ. సుధాకర్ గారు మాట్లాడుతూ, ఈ కేంద్రంలో విద్యార్థులు, యువత, పెద్దలు మరియు కుటుంబాలకు కౌన్సెలింగ్ సేవలు అందిస్తామని తెలిపారు. ఒత్తిడి నిర్వహణ, డిప్రెషన్, ఆందోళన, సంబంధాల సమస్యలు, కెరీర్ గైడెన్స్ మరియు ప్రవర్తనా చికిత్సపై ప్రధానంగా దృష్టి సారిస్తామని చెప్పారు.

ఈ ప్రారంభోత్సవానికి సీనియర్ సీనియర్ బిజెపి నాయకులు, ప్రశాంత్, పద్మావతి, సైకాలజిస్ట్ రాజు ఆచార్య , మానసిక ఆరోగ్య నిపుణులు, విద్యావేత్తలు మరియు నగరం నుండి అనేక మంది శ్రేయోభిలాషులు హాజరయ్యారు.

# వేణు ఉడుగుల చేతుల మీదుగా

## 'సింగిల్ రాజు' మూవీ టైటిల్, గ్లింప్స్ విడుదల

టాలీవుడ్‌లో మరో అందమైన గ్రామీణ ప్రేమకథ ప్రేక్షకుల ముందుకు రానుంది. విశ్వస్, మౌనిక, దివ్య ప్రధాన పాత్రల్లో, యువ దర్శకుడు ఎస్.ఎస్. వర్మ తెరకెక్కిస్తున్న చిత్రం 'సింగిల్ రాజు'. విభిన్నమైన టైటిల్‌తో ఇప్పటికే ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ సినిమా టైటిల్, గ్లింప్స్ విడుదల కార్యక్రమం 'మా ఈవెంట్స్' సహకారంతో హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి దర్శకుడు, నిర్మాత వేణు ఉడుగుల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగా 'సింగిల్ రాజు' టైటిల్ పోస్టర్‌తో పాటు గ్లిమ్స్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా వేణు ఉడుగుల మాట్లాడుతూ.. "ఎస్.ఎస్. వర్మ, విశ్వస్ ఇద్దరూ నాకు ఎంతో ఇష్టం. ఈ సినిమా కథ వినగానే చాలా ఇంట్రస్టింగ్‌గా అనిపించింది. ఎంతో ధృడ సంకల్పంతో ఈ సినిమాను ప్రారంభించారు. చాలా బాగా తెరకెక్కిస్తున్నారు. చిత్ర యూనిట్ మొత్తం మంచి కష్టపడి పనిచేస్తోంది. ఈ సినిమా పెద్ద విజయాన్ని అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు.



దర్శకుడు ఎస్.ఎస్. వర్మ మాట్లాడుతూ.. "వేణు ఉడుగుల అన్న సపోర్ట్ లేకపోతే ఈ సినిమా సాధ్యమయ్యేది కాదు. ఈ సినిమా కోసం నాకంటే ఎక్కువగా మా అమ్మానాన్నలు కష్టపడ్డారు. ప్రేక్షకులను తప్పకుండా అలరించే మంచి ఎంటర్‌టైనర్‌గా 'సింగిల్ రాజు' నిలుస్తుందనే నమ్మకం ఉంది" అన్నారు.

హీరో విశ్వస్ మాట్లాడుతూ.. "దర్శకుడు ఎస్.ఎస్. వర్మ మేము ఎంతో ఫ్యాషన్ తో చేస్తున్న సినిమా. విలేజ్ లో షూటింగ్ జరుగుతున్నప్పుడు అక్కడ అందరూ సపోర్ట్ చేశారు. మా సినిమా ను ప్రతి ఒక్కరు ఆదరించాలని కోరుకుంటున్నాం." అని అన్నారు.

హీరోయిన్లు మౌనిక, దివ్య మాట్లాడుతూ.. మా సినిమా అందరికి నచ్చుతుందనే నమ్మకం ఉంది. విలేజ్ బ్యాక్ గ్రౌండ్ లో జరిగే కథలో అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. డైరెక్టర్ కు థాంక్స్. టీమ్ అందరూ సపోర్ట్ చేశారు. అని అన్నారు.


టైటిల్ లోగోలో కనిపిస్తున్న 'బ్రోకెన్ హార్ట్' ఎమోజీని బట్టి ఈ చిత్రం యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్నట్టు తెలుస్తోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. త్వరలోనే నటీనటులు, ఇతర విశేషాలను చిత్ర బృందం అధికారికంగా ప్రకటించనుంది.

సాంకేతిక విభాగం:
దర్శకత్వం: ఎస్.ఎస్. వర్మ
పాటలు: గోరటి వెంకన్న, మిట్టపల్లి సురేందర్
ఛాయాగ్రహణం: సాయితేజ కుందారపు, నితీష్
ఎడిటింగ్: యునిక్ బొజ్జపల్లి
ప్రొడక్షన్ డిజైనర్: రాజ్ మామిడి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రాఘవేందర్ వర్మ
సీఈఓ: శివ వర్మ సుంకరి
క్రియేటివ్ పబ్లిసిటీ: గణేష్ రత్నం
డిజిటల్ పీఆర్: మమతా రెడ్డి కాశం
పీఆర్వో: అశోక్ దయ్యాల

## ఏపీ సినీ పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ స్టేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అభినందనలు

### బాలయ్య వ్యాఖ్యలకు ప్రత్యేక ప్రశంసలు

తెలంగాణ స్టేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, ఏపీ ఎస్ డి సి నూతన ఛైర్మన్ పి. భరత్ భూషణ్ గారు మరియు డైరెక్టర్లకు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న ఈ నిర్ణయం ఎంతో సానుకూలమైన అడుగని పేర్కొంది.


E-mail : hsfcc41@gmail.com
Website : www.tsfcc1941.com
Phone : 040-23552830
Mobile : 96408 55520
TSFCC ESTD 1941
TELANGANA STATE FILM CHAMBER OF COMMERCE™
(The Hyderabad State Film Chamber of Commerce)
(Nizam Circuit)
Plot No. 42-C, 3rd Floor, Road No. 11, Beside Sai Baba Temple, Film Nagar, Jubilee Hills, Hyderabad - 500 096. T.S
(Recognised By Govt. of T.S.)

DATE: 25-05-2026

PRESS NOTE

The Telangana State Film Chamber of Commerce extends its heartfelt congratulations to the newly appointed Chairman Sri P. Bharat Bhushan garu and Directors of APSFTVTDC upon their assumption of charge. We are very happy to witness the Andhra Pradesh Government taking such a healthy and positive step towards the growth and development of the Telugu Film Industry.

We would especially like to appreciate the valuable and heartfelt words spoken by our beloved Hero, MLA respected personality, Shri Nandamuri Balakrishna garu during the event.

His comments regarding the present crises faced by Single Screen Exhibitors were deeply encouraging and emotionally touching. He rightly highlighted that many single-screens theaters are struggling for survival and are even facing closure situations. His concern towards exhibitors and theaters reflects his true understanding of the industry's ground realities.

"Telangana Single Screen Exhibitors are not asking for special favors _ they are asking for a fair, transparent, and sustainable system that can protect theatres and strengthen the Telugu Film Industry for the future."

The Telangana State Film Chamber of Commerce and Telangana Exhibitors wholeheartedly appreciate and thank Shri Nandamuri Balakrishna garu for openly speaking about the problems of single-screen theatres and standing in support of the Exhibition Sector.

Regards

(V.L. SRIDHAR)
HON. SECRETARY

ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ స్టేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రత్యేకంగా అభినందించింది. ముఖ్యంగా సింగిల్ స్క్రీన్ థియేటర్ల ప్రస్తుత సంక్షోభ పరిస్థితులపై బాలయ్య వ్యక్తం చేసిన ఆవేదన హృదయాన్ని తాకిందని పేర్కొంది.

సింగిల్ స్క్రీన్ ఎగ్జిబిటర్లు ఎదుర్కొంటున్న కష్టాలను బాలకృష్ణ చాలా స్పష్టంగా ప్రస్తావించారని, అనేక థియేటర్లు మనుగడ కోసం పోరాడుతూ మూతపడే పరిస్థితికి చేరుకున్నాయని ఆయన వ్యాఖ్యలు ఇండస్ట్రీ వాస్తవ పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయని తెలిపింది.

"తెలంగాణ సింగిల్ స్క్రీన్ ఎగ్జిబిటర్లు ప్రత్యేక సౌకర్యాలు కోరడం లేదు. థియేటర్లను కాపాడేలా, తెలుగు సినీ పరిశ్రమను బలోపేతం చేసేలా న్యాయమైన, పారదర్శకమైన, స్థిరమైన వ్యవస్థ కావాలని మాత్రమే కోరుతున్నారు" అని ఫిల్మ్ చాంబర్ పేర్కొంది.

సింగిల్ స్క్రీన్ థియేటర్ల సమస్యలను బహిరంగంగా ప్రస్తావించి, ఎగ్జిబిటర్లకు మద్దతుగా నిలిచినందుకు నందమూరి బాలకృష్ణకు తెలంగాణ స్టేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ ఎగ్జిబిటర్స్ కృతజ్ఞతలు తెలిపాయి.

## నివేదా థామస్ తమ్ముడు హీరోగా "బెంగుళూరు మహానగరం లో బాలక"

### మొదటి షెడ్యూల్ పూర్తి




మంత్ర మూవీ మేకర్స్ , ఫాల్కన్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా, మహి – రాజ్ ద్వయ దర్శకత్వంలో బెంగళూరు మహానగరంలో బాలక చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇటీవలే మొదటి షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మొదటి లుక్, కథానాయకుడు ప్రియదర్శి విడుదల చేశారు. తెలుగు కుర్రాడు బెంగళూరులో ఎదుర్కొనే కష్టాల నేపథ్యంతో వినోదభరితమైన కథగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా వరంగల్, హనుమకొండ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంది.

నివేదా థామస్ తమ్ముడు నిఖిల్ థామస్ నటిస్తున్న ఈ చిత్రానికి మల్లూ నాయక్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. విశ్వదీప్ సంగీతాన్ని అందిస్తున్నారు, హర్షిత్ కొటా ఏడిటర్ గా చేస్తున్నారు.

ఈ చిత్రంలో రఘు కారుమంచి ప్రముఖ పాత్రలో నటిస్తుండగా, ఆయనతో పాటు చిత్రం శ్రీను కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. అలాగే నటులు మరియు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు ధనరాజ్ వినీత్, మహేంద్ర, అచ్యుత్ కూడా ఈ చిత్రంలో నటిస్తున్నారు.

ఈ చిత్రానికి నిర్మాతలు – సి.ఎచ్.వీ శర్మ, ఎంఎస్ఎన్ మూర్తి
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ –మేరీ జెన్నిఫర్
దర్శకత్వం – మహి, రాజశేఖర్
కథ: మహి
సినిమాటోగ్రాఫర్ –మల్లూ నాయక్
సంగీతం – విశ్వదీప్
ఏడిటర్ – హర్షిత్ కొటా
కాస్ట్యూంస్ – ప్రణతి
పబ్లిసిటి – చిన్మయి
పిఆర్ఓ – వీర బాబు



## జూన్‌లో ప్రారంభం కానున్న తెలుగు తొలి ట్రావెల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్

### కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ సందర్భంగా 'బిగ్ బాస్' ఫేమ్ శ్రీ సత్య చేతుల మీదగా 'విహారి ఓటీటీ ' గ్లోబల్ విజన్ ఆవిష్కరణ

ప్రతిష్టాత్మకమైన కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో విహారి ఓటీటీ టీమ్ ప్రత్యేక ప్రివ్యూ విడుదల చేసింది. దీంతో తెలుగు డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ ట్రావెల్ స్టోరీల రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది.



18 ఏళ్లుగా ట్రావెల్ కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న విహారి, ఇప్పుడు పూర్తిస్థాయి గ్లోబల్ ట్రావెల్ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌గా మారుతోంది. తెలుగు మీడియాలో ట్రావెల్ షోలలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న విహారి, ప్రపంచంలోని పర్యాటక ప్రదేశాలు, సంస్కృతి, సంప్రదాయాలు, రుచులు, ప్రత్యేకతలను ప్రేక్షకులకు చేరవేసింది.

ఇప్పటికే టెలివిజన్ ద్వారా ఎన్నో అద్భుతమైన ప్రయాణ కథనాలు అందించిన విహారి, ఇప్పుడు ఓటీటీ రూపంలో మరింత విస్తృతంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు భాషలో ట్రావెల్‌కు మాత్రమే అంకితమైన తొలి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌గా విహారి ఓటీటీ జూన్‌లో గ్రాండ్‌గా ప్రారంభం కానుంది.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper



GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >



సంపుటి : 01 | సంచిక : 133 | మంగళవారం | 26-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938


# నూతన ఆంధ్ర ప్రదేశ్ ఎఫ్డిసి కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా హాజరైన నందమూరి బాలకృష్ణ, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా ఎఫ్డిసి సభ్యులుగా ఎన్నికైన వారి ప్రమాణస్వీకారం అలాగే అధికార బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా విజయవాడలో సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు మధ్య ఒక కార్యక్రమం జరిగింది. నందమూరి బాలకృష్ణ గారు ముఖ్యఅతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో ఏపీ ఎఫ్డిసి నూతన చైర్మన్ గా ఎన్నికైన భరత్ భూషణ్ గారు అలాగే ఇతర సభ్యులందరూ ప్రమాణ స్వీకారం చేసి ప్రసంగించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ నా నమస్కారాలు. నాకు ఈ అవకాశం ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, మంత్రివర్యులు కందుల దుర్గేష్ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. వారి ఆలోచన విధానానికి అనుగుణంగా నా కర్తవ్యం నిర్వహించి నా బాధ్యతను విజయవంతం చేస్తానని తెలియజేస్తున్నాను. 1984లో నందమూరి తారక రామారావు గారు ఒక కమిటీ వేసి సినీ పరిశ్రమలు అభివృద్ధి చేశారు. ఇప్పుడు అదే విధంగా చంద్రబాబు నాయుడు గారు ఆధ్వర్యంలో బాలకృష్ణ గారి సహకారంతో ఈ కమిటీను పూర్తిస్థాయిలో నిర్మించినందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. బాలకృష్ణ గారు తమ విలువైన సమయాన్ని సినీ పరిశ్రమ అభివృద్ధి చెందే వైపు, ఆంధ్రప్రదేశ్లో సినీ రంగం అభివృద్ధి చెందాలని ఆకాంక్షతో ఈ కార్యక్రమంలో మాకు అన్ని విధాలుగా సహకరించి ఆయనకు జీవులకాలం ఉండబడి ఉంటాము. అలాగే పవన్ కళ్యాణ్, కందుల దుర్గేష్ గారి సహకారంతో రాష్ట్రంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. ఈ అవకాశం నాకు వచ్చినందుకు ముఖ్య కారణమైన నందమూరి బాలకృష్ణ గారికి, నందమూరి మోహన్ కృష్ణ గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అన్నారు.

నటుడు సుమన్ తల్వార్ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి హాజరైన బాలకృష్ణ గారికి, నూతన ప్రెసిడెంట్ భరత్ భూషణ్ గారికి, మంత్రి కందుల దుర్గేష్ గారికి, తోటి సభ్యులకు అందరికీ నమస్కారం. ఒక నెల క్రితం బాలయ్య గారు ఫోన్ చేసి నాకు ఎఫ్డిసిలో బాధ్యత స్వీకరించాలని ఆంధ్రప్రదేశ్ లో సినీరంగం అభివృద్ధి చెందెందుకు మీరు తోడ్పడాలని అన్నప్పుడు నాకు ఎంతో సంతోషం అనిపించింది. ముఖ్యంగా ఒక డైరెక్టర్ గా ఎన్నుకోవడం చాలా గర్వంగా అనిపించింది. ముందుగా ఇక్కడ స్టూడియోలు పెట్టుకునేందుకు ఆ రోజుల్లో ఎన్టీఆర్ గారు ముందుకు వచ్చారు. అది చాలా రిస్క్ అయినప్పటికీ వారు చిత్రపరిశ్రమ కోసం ఎంతో గొప్ప సాహసం చేశారు. హైదరాబాద్ లాగా అమరావతి కూడా ఒక సినీ హబ్ లా మారాలని కోరుకుంటున్నాను. ఇండస్ట్రీ ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి చెందాలని ఇంత శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీ ముందుకు వెళ్లడానికి కారణమైన డిస్ట్రిబ్యూటర్స్ ను మనం కాపాడుకోవాలి. ఆంధ్రప్రదేశ్ లో షూటింగులు జరిగితే తద్వారా మంచి ఆదాయం కూడా వస్తుంది. మనకు ఇప్పటికే ఎన్నో మంచి సౌకర్యమైన అందంగా ఉండే లొకేషన్స్ ఉన్నాయి. అందరికి మంచి జరగాలని కోరుకుంటున్నాను. నా శక్తిగా ఫిలిం డెవలప్మెంట్ ముందుకు తీసుకుని వెళ్లి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు వచ్చేలా చేస్తాను" అన్నారు.

నటి ఝాన్సీ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి హాజరైన అందరికీ నమస్కారం. ఈ రాష్టానికి రామారావు గారు ముఖ్యమంత్రిగా చేయడం సినీ పరిశ్రమ, తెలుగు ప్రజల అదృష్టంగా భావిస్తున్నాను. అలాగే ఇప్పుడు అదే పరిశ్రమ నుండి ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ గారు ఉన్నారు. అదే విధంగా బాలయ్య గారు ప్రభుత్వంలో ఉన్నారు. ఎంతో అనుభవం ఉన్న వారితో కలిసి ఈ బాధ్యతను స్వీకరించడం నాకు చాలా గర్వంగా ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా సినీ పరిశ్రమ కోసం ఎంతగానో కృషి చేశారు. ఆ ఫలితాన్ని మనం ఈరోజు అనుభవిస్తున్నాము. ఇప్పుడు అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ లో కూడా చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను" అన్నారు.



దర్శకుడు మెహర్ రమేష్ గారు మాట్లాడుతూ... "ఆంధ్రప్రదేశ్లో సినీ పరిశ్రమ అభివృద్ధి చెందినందుకు ఫెడరేషన్ సభ్యులుగా మమ్మల్ని ఎన్నుకోవడం ఎంతో గౌరవంగా ఉంది. కచ్చితంగా ఇక్కడ సినీ పరిశ్రమ అభివృద్ధి చెందే విధంగా మేమంతా కలిసి కృషి చేస్తాము. పవన్ కళ్యాణ్ గారికి చిత్ర పరిశ్రమ మీద ఉన్న ప్రేమ ఈ అభివృద్ధిని ముందుకు వెళ్లేలా చేస్తుందని నేను నమ్ముతున్నాను" అన్నారు.

రచయిత బొర్రా సాయి మాధవ్ గారు మాట్లాడుతూ... "వాస్తవానికి మా అందరికీ ఇచ్చింది పదవులు కాదు, బాధ్యత. కచ్చితంగా ఆంధ్ర ప్రదేశ్ లో సినీ రంగం, టీవీ �డ నాటక రంగం అభివృద్ధి చెందే బాధ్యత మాపై ఉంది. ఈ బాధ్యతలను మమ్మల్ని భాగస్వామ్యులు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, మమ్మల్ని వెండి నుండి ప్రోత్సహిస్తున్న బాలకృష్ణ గారికిఅందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నా అనుభవాన్ని ఉపయోగించి ఈ అన్ని రంగాలలో అభివృద్ధి చెందినందుకు నా ప్రయత్నంగా నేను కృషి చేస్తానని మాటిస్తున్నాను" అన్నారు.

నాటక రంగం నుండి కందిమల్ల సాంబశివరావు గారు మాట్లాడుతూ... "ముందుగా నందమూరి తారక రామారావు గారికి నివాళులు అర్పిస్తున్నాను. ఆయనకు నాటక రంగం అంటే ఎంతో ఇష్టం. ఎంతోమంది కళాకారులకు ఈ ప్రభుత్వం అండగా ఉండాలని, ఈ ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్ని ఉత్సవాలు జరగాలని కోరుకుంటున్నాను. ఒక స్పష్టమైన నివేదికతో భవిష్యత్ లో కూడా ఉండేలా చూడాలని, నాకు ఈ బాధ్యతను అప్పగించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు అనుకుంటున్నాను" అన్నారు.

దర్శక నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నా నమస్కారం. కృష్ణా నది తీరాన శ్రీ కనకదుర్గ అమ్మవారి పాదాల చెంత స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి జన్మస్థలం నుండి ఒక మంచి కార్యంలో భాగస్వామ్యంగా ఉండటం గౌరవం. ఈ సందర్భంగా అమరావతిలో మేము ఒక స్టూడియో, అలాగే ప్రభుత్వ సహకారంతో రాష్ట్రమంతటా థియేటర్లు కడతాము. అలాగే కృష్ణా నది తీరంలో ఈ సంవత్సరం 5 సినిమాలు తీస్తామని హామీ ఇస్తున్నాను. ఒకప్పటి ఆంధ్ర ప్రదేశ్ సినీ వైభవం రావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక, పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కందుల దుర్గేశ్వర్ మాట్లాడుతూ... "ఈరోజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నటుడు, శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అలాగే ఈరోజు కొత్తగా పదవి స్వీకారం చేసినందుకు ఆంధ్రప్రదేశ్ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్ గారికి, ఇతర సభ్యులందరికీ, ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. గ్రత ప్రభుత్వ సమయంలో ఆంధ్రప్రదేశ్లో సినీ పరిశ్రమకు అలాగే కళలకు ఎటువంటి ప్రోత్సాహం లేదు. ఈ రంగాలకు ఎటువంటి ప్రోత్సాహం లేని సమయంలో 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సహజంగానే కళల పట్ల, సినీ పరిశ్రమ పట్ల ప్రత్యేక అభిరుచి ఉన్నటువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు వారి పూర్తిస్థాయి సహకారాన్ని అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర ప్రదేశ్ లో సంక్షేమ అభివృద్ధితో పాటు కళను ప్రోత్సహించాలని ఆలోచనతో అన్ని ఉత్సవాలు ప్రోత్సహిస్తూ ఆంధ్రప్రదేశ్ లో చరిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఈ విధంగా ఎఫ్డిసి సభ్యులను నియమించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళలు అద్భుతంగా విడిసిల్లాలని ఉద్దేశంతో భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగాలని ఈ ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుంది. నంది అవార్డులు కార్యక్రమం కొనసాగించే దిశగా ఉన్నాము. తెలుగు సినిమాలతో పాటు ఇతర సినీ పరిశ్రమ వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి షూటింగులు చేసుకుంటున్నారు. ఇక్కడ అద్భుతమైన లొకేషన్స్ ఉన్నాయి. మౌలిక సదుపాయాలను అందరికీ అందించే దిశగా పని చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇక్కడ సినిమాలు చేసేవారికి అండగా నిలుస్తుంది, అని సౌకర్యాలు ఇస్తుందని తెలియజేస్తున్నాము. భవిష్యత్తులో ఈ ఎఫ్డిసితో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందిందుకు మరింత కృషి చేస్తుంది. మరోసారి ఎఫ్డిసి సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను" అన్నారు.

నటుడు, శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ గారు మాట్లాడుతూ... "అందరికీ నమస్కారం. నూతన ఎఫ్డిసి చైర్మన్ గారికి, సభ్యులకు, ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నా ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ వేరుగా విడిపోయిన తర్వాత ఎఫ్డిసి నియమించడం జరిగింది. ఈరోజు మరోసారి తిరిగి ఎఫ్డిసి సభ్యులను నియమించడం జరిగింది. ఈ ఎఫ్డిసి సభ్యులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరికీ పేరుపేరున అభినందనలు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రివర్యులు కందుల దుర్గేష్ గారు అందరం ఈ రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలని భావించాము. గతంలో కూడా విజయవాడ నుండి ఎంతో శనిరంగం అభివృద్ధి చెందింది. ఆంధ్రప్రదేశ్ నుండి సినిమా కలెక్షన్లు చాలా భారీగా వస్తాయి. షూటింగ్స్ కోసం నేను కూడా ఆంధ్ర ప్రదేశ్ లో చాలా ప్రాంతాలలో చేశాను. మంచి లొకేషన్స్ ఉన్నాయి. సినిమా షూటింగులు సజావుగా జరిగేందుకు ప్రభుత్వం, ప్రజలు సహకరించే విధంగా ఉంటుంది. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు పుట్టిన ఈ కృష్ణా జిల్లా నుండి ఈ కార్యక్రమం మొదలు పెట్టడం మంచి విషయంగా భావిస్తున్నాను. సభ్యులు అందరూ వారి అనుభవాన్ని ఉపయోగించి అతివేగంగా ముందుకు తీసుకువెళ్ళాలి. అందరూ మంచి సినిమాలు చేయాలి. ప్రస్తుతం కొన్ని పరిస్థితులు అనుకూలంగా లేవు, థియేటర్లు మూసివేయబడుతున్నాయి కానీ ఇకపై అలా జరగకుండా అభివృద్ధి చెందే విధంగా ముందుకు వెళ్లాలి. చిత్ర పరిశ్రమను ఇక్కడ కూడా అభివృద్ధి చేసి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరికీ ఉంది. అన్ని ఉత్సవాలు, ప్రోత్సాహాలతో కళను ముందుకు తీసుకువెళ్తాము. ఎక్కువ సినిమాలు చేయాలి, ఆ సినిమాలు ప్రేక్షకులను మెప్పించి. చిత్ర పరిశ్రమ ముందుకు వెళ్లాలి అని కోరుకుంటూ మరోసారి ఈ కార్యక్రమానికి హాజరైన అందరికీ నా కృతజ్ఞతలు" అంటూ ఈ కార్యక్రమాన్ని ముగించారు.

తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి మా అసోసియేషన్, నిర్మాతల మండలి, 24 క్రాఫ్ట్ లో అన్ని విభాగాల వారు, అదేవిధంగా డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ ఈ కార్యక్రమానికి హాజరై సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.





